విశాలాంధ్ర

శుక్రవారం 30, డిసెంబర్ 2022

విశాలాంధ్ర ప్రాంతీయం
గుంటూరు, బాపట్ల, పల్నాడు

ఉర్దూ భాషాభివృద్ధికి ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర-గుంటూరు : ఉర్దూ భాష అభివృద్ధికి, మైనార్టీ విద్యార్థుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్ మెంట్ ఆఫ్ మైనారిటీస్ రాష్ట్ర డైరెక్టర్ ఎండీ మస్తాన్ వలి అన్నారు. స్థానిక చౌత్ర సెంటర్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సీఈడీఎం(సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్) ఆధ్వర్యంలో ఉర్దూ మాధ్య మంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినులకు ఉచిత స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని అభివృద్ధి బాటలో పయనించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్యం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించి ఈ స్టడీ మెటీరియల్ రూపొందించిందన్నారు. ఉర్దూ డీఐ ఎండీ ఖాసిం మాట్లాడుతూ సకాలంలో ఈ మెటీరియల్ రూపొందించడానికి కృషిచేసిన సీఈడీఎం డైరెక్టర్ డాక్టర్ మస్తాన్ వలి తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయని బి.విజయలక్ష్మి మాట్లాడుతూ ఉర్దూ విద్యార్థులందరూ ప్రభుత్వం కల్పించిన ఈ సదుపాయం ఉపయోగించుకోవాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ఆరిఫ్, రఫీయా మొహమ్మదీ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వాభిమానం, సాధికారతతో ఎదగాలి

విశాలాంధ్ర-గుంటూరు : దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న మహిళలు కాలానుగుణంగా ఆత్మవిశ్వాసం, ఆర్థిక ప్రగతి అనే రెండు అంశాలతో సామాజిక ఎదుగుదల ద్వారా దేశం అన్నివిధాల అభివృద్ధి చెందుతుందని రోటరీ క్లబ్ జిల్లా రీజియన్ చైర్మన్ కె.శ్రీధర్ బాబు అన్నారు. స్థానిక కాకానిరోడ్డు వాసవి కాంప్లెక్స్ ప్రక్కన సిటీ మార్కెట్ కాంప్లెక్స్ ఆవరణలో ప్రగతి నారీ శక్తి పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ దానికి అనుబంధంగా ఆర్గానిక్ ఉత్పత్తుల అమ్మకాల కేంద్రం వైష్ణవి ఎంటర్‌ప్రైజెస్‌లను శ్రీధర్ బాబు, తాడేపల్లి రాజగృహ అధినేత రత్నప్రదీప్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రగతి నారీ శక్తి, వైష్ణవి ఎంటర్‌ప్రైజెస్ ఫౌండర్ చైర్మన్ పొట్లూరి దేవి మాట్లాడుతూ గత రెండున్నర దశాబ్దాలుగా మహిళ జాగృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు వారి కాళ్ళపై వాళ్లు నిలబడే లాగా స్వయం సహాయ గ్రూపుల ద్వారా వృత్తి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ ప్రత్యూష సుబ్బారావు, నారీ శక్తి గౌరవాధ్యక్షురాలు రాచకొండ రాజకుమారి, ముస్లిం ఐక్యవేదిక జనాబ్ రహమాన్, చైతన్యం శ్రీనివాస్, నేహా టెక్స్‌టైల్స్ కుసుమ, మల్లిక, పి.వైష్ణవి, పి.సింధు, వాణి, మునెమ్మ, సమర్థని, జయలక్ష్మి, సౌజన్య, సీత, పూలవతి తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యాచరణతో ముందుకెళ్తాం

విశాలాంధ్ర-తెనాలి : నూతన కార్యాచరణతో తమ పార్టీ ముందు కెళ్లనున్నదని తెనాలి అసెంబ్లీ జనసేన నాయకులన్నారు. డిసెంబర్ 31 సాయంత్రం నుంచి జనవరి 1 వరకు తెనాలిలో నాదెండ్ల మనోహర్ అందుబాటులో ఉంటారని చెప్పారు. అర్హులైన వికలాంగులు, వృద్ధులకు పెన్షన్ రద్దు దారుణమని వారి విషయంలో ప్రభుత్వం పున:పరిశీలన చేయాలని వారి వెన్నంటి జనసేన ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో పసుపులేటి మురళీకృష్ణ, బండారు రవికాంత్, ఇస్మాయిల్‌బేగ్, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక రుగ్మతలకు మూలం మూఢత్వం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దేశంలో నెలకొన్న అనేక సామాజిక రుగ్మతలకు మూలం మూఢత్వమని జన విజ్ఞాన వేదిక నాయకులు సీహెచ్ చలమారెడ్డి అన్నారు. కరోనా వైరస్ కంటే ఇది ప్రమాదకారి అని హెచ్చరించారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'మీడియా, ప్రభుత్వాల తీరు తెన్నులు'పై చర్చ జరిగింది. ఈ సందర్భంగా చలమారెడ్డి మాట్లాడుతూ ప్రపంచాన్ని కుదిపేసిన కరోనా వైరస్ నియంత్రించేందుకు అభివృద్ధి చెందిన దేశాలకు ధీటుగా మనమే వ్యాక్సిన్ తయారు చేసుకున్నామని, అంతటి సామర్థ్యాన్ని సాధించినా అంతే స్థాయిలో మూఢ విశ్వాసాల వరదలో కొట్టుకుపోతున్నాయన్నారు. మీడియాలో కూడా మూఢత్వ ప్రచారాలు ఊపందుకున్నాయన్నారు. ప్రముఖ హేతువాది కె.చంద్రశేఖర్ మాట్లాడుతూ మనుషుల మధ్య దూరాన్ని తగ్గించటంలో సౌకర్యాలు కల్పించటంలో విశ్వ రహస్యాలు ఛేదించటంలో శాస్త్ర సాంకేతిక రంగం ఎంతో పురోగతి సాధించిందన్నారు. అనంతరం అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సాధించిన, సాధిస్తున్న ప్రగతి వేదికలపై మూఢత్వాన్ని పెంచిపోషించటమే అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ చర్చలో సాయిరాం, మురళీకృష్ణ ఉన్నారు.

స్కోప్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ దేవరపల్లి కొండలరావు (డీకె)చేస్తున్న సేవలకు గ్రీన్ ఇండియా పరివార్ ఫౌండేషన్ వారు 'ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఐకానిక్ అవార్డు' వరించింది. ఈ అవార్డును నూజివీడు క్యాంపస్ నందు రాజీవ్ గాంధీ యూనివర్సిటీ నాలెడ్జ్ ఆఫ్ టెక్నాలజీ ఛాన్సలర్ కేసీ రెడ్డి చేతుల మీదుగా డీకే అందుకున్నారు. ఈ సందర్భంగా కేసీ రెడ్డి మాట్లాడుతూ నా స్టూడెంట్ కొండలరావు సామాజిక సేవ చేస్తున్నందుకు ఆనందంగా ఉందని, కరోనా సమయంలో ఆహారం, అల్పాహారం, మందులు, మాస్కులు అందించటం గొప్ప విషయమని కొనియాడారు. ఇంకా ఎంతోమందికి సేవ చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. డీకే మాట్లాడుతూ మా గురువర్యులు కేసీ రెడ్డి చేతుల మీదుగా అవార్డు తీసుకోవటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్, స్టాఫ్, ఆంధ్ర యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు అర్జున్, లాజరు తదితరులు పాల్గొన్నారు.

పతకాలు సాధించిన క్రీడాకారులు

విశాలాంధ్ర-తెనాలి : స్థానిక చెంచుపేట లోని యూనిక్ తైక్వాండ్ అకాడమీలో 16 మంది తైక్వాండో క్రీడాకారులు 23,24,25తేదీలలో ప్రకాశం జిల్లా ఒంగో లులో అంబేద్కర్ భవన్‌లో జరిగిన 25వ జాతీయస్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొని 5 స్వర్ణపతకాలు, 8 రజత పతకాలు, 3 కాంస్య పతకాలు సాధించారని యూనిక్ తైక్వాండో అకాడమీ డైరెక్టర్, కోచ్ బట్టు నాగరాజు చెప్పారు. అందె బాలచంద్రమౌళి, అనిల్, రవి, కిరణ్, క్రీడాకారులను అభినందించారు.

మృతుల కుటుంబాలకు టీడీపీ సంతాపం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: నెల్లూరు జిల్లా కందుకూరులో బుధవారం రాత్రి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అపశ్రుతి చోటు చేసికొని 8మంది టిడిపి నాయకులు తొక్కిసలాటలో మృతి చెందం బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు గుంటూరు జిల్లా ఫిరంగిపురం టీడీపీ నాయకులు గురువారం వారి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. టిడిపికి కార్యకర్తలైన 8మంది అమరుల పోటోలకు కొవ్వొత్తులు వెలిగించి వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ దేవుని వేడుకొని పార్టీ కార్యాలయంలో ప్రదర్శన చేశారు. మండల పార్టీ అధ్యక్షులు మండవ నర్సింహారావు, పి.బాబు, సంపతి నాగేశ్వరావు, సర్పంచ్ మండవ పెద నర్సింహారావు, యోహాను, బంధనాధం సతీష్, పి.లూర్థయ్య, పున్నారెడ్డి, కోటా శేషు, పుల్లగూర సీతారామరాజు, పచ్చల రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

హోం కంపోస్ట్ తయారిపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగరంలో సచివాలయాల వారీగా వ్యర్థాల నుంచి క్లస్టర్, హోం కంపోస్ట్ తయారికి కార్యదర్శులు ప్రజల్లో అవగాహన కల్పిం చాలని కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. గురువారం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మంది రంలో ప్రజా రోగ్య విభాగ అధికారులతో నగరంలో పారిశుధ్య పనులు, ఇంటింటి చెత్త సేకరణ, సర్వీస్ రిక్వస్ట్‌లు, ట్రేడ్ లైసెన్స్‌లపై, ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రోసెసింగ్ కార్యదర్శులతో సచివాలయాల్లో అందే సేవల పెంపుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రతి వార్డ్ సచివాలయం పరిధిలో ప్రతి కార్యదర్శి ప్రజలకు హెూం కంపోస్ట్ తయారి ప్రాధాన్యత, అవగాహన కల్గించాలని, అలాగే అపార్ట్మెంట్‌ల్లో క్లస్టర్ కంపోస్ట్ యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెద్ద మొత్తంలో వ్యర్థాలు వచ్చే హెూటల్స్, రెస్టారెంట్లు కూడా తప్పనిసరిగా ఆన్ సైట్ క్లస్టర్ కంపోస్ట్ యూనిట్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. 2023 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగరం మెరుగైన ర్యాంక్ సాధించేలా ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని అందులో భాగంగా ఎంహెచ్ఓ నగరంలో రోజువారీ పారిశుధ్య పనులు, కార్మికుల, కార్యదర్శుల, ఎస్.ఐ.ల హాజరు పర్యవేక్షణ చేస్తారని, సీఎంఓహెచ్ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ ర్యాంక్ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటారన్నారు. అనంతరం పారిశుధ్య పనులపై సమీక్ష చేస్తూ ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరగాలన్నారు. అదనపు కమిషనర్ పెద్ది రోజ, డిప్యూటీ కమిషనర్ టి.వెంకట కృష్ణయ్య, సి.ఎం.ఓ.హెచ్. డాక్టర్ విజయలక్ష్మీ, ఎం.హెచ్.ఓ. డాక్టర్ భాను ప్రకాష్, ఈ.ఈ. కొండారెడ్డి, డి.ఈ.ఈ. హనీఫ్, యస్.య స్.లు ఆనందకుమార్, ఆయుబ్ ఖాన్, సోమశేఖర్ పాల్గొన్నారు.

ఇప్పటంలో రూ.13 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి

విశాలాంధ్ర-తాడేపల్లి : ఇప్పటంలో రూ.13 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశామని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఆయన ఇప్పటంలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అప్పటి మంత్రి మురుగుడు హనుమంతరావు చేతులు మీదుగా కళ్యాణ మండపాన్ని ప్రారంభించుకున్నామని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో కళ్యాణ మండపాన్ని సుమారు రూ.80 లక్షల వ్యయంతో పూర్తిస్థాయి హంగులతో తీర్చిదిద్ది ఇప్పటంతో పాటు పరిసర ప్రాంతాలైన వడ్డేశ్వరం, గుండిమెడ, కొలను కొండ ప్రాంతాలకు చెందిన పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లల్లో జరిగే శుభకార్యాలను అతి తక్కువ ఖర్చుతో నిర్వహించుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. కళ్యాణ మండపంతో పాటు వంగవీటి మోహన రంగా, గౌతు లచ్చన్న, చాకలి ఐలమ్మ పేర్లతో నిర్మాణం పూర్తి చేసుకున్న అదే ఆవరణలోని భవనాలను కూడా ప్రారంబిస్తారని అన్నారు. ఇక ఇప్పటంలో జగనన్న కాలనీలో నూటికి నూరుశాతం ఇళ్లు నిర్మాణాలు పూర్తి అయ్యాయని, ప్రస్తుతం గ్రావెల్ రోడ్లు పోరుగా సిమెంటు రోడ్లు, సిమెంటు డ్రైనేజిల నిర్మాణాలకు టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే పనులు ప్రారంభించి కాలనీ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ తాడేపల్లి మండల యువజన విభాగ అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి, కమిషనర్ శారదాదేవి, డీఈ కృష్ణారెడ్డి, తాడేపల్లి తహశీల్దార్ శ్రీనివాసులరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు లచ్చి వెంకటేశ్వరరావు, తుల సీదాసు, హరిబాబు గౌడ్, బ్రహ్మారెడ్డి, కత్తిక రాఘవరావు, నూతక్కి శ్రీనివాసరావు, అమిరిశెట్టి వెంకటేశ్వర్లు, గాజుల చిన్నా, ప్రవీణ్ పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన మైనారిటీ కమిషన్ సభ్యులు

విశాలాంధ్ర-పొన్నూరు : గవర్నర్ హరిచందన్ విశ్వ భూషణ్‌ను గురువారం ఆయన కార్యాలయంలో రాష్ట్ర మైనారిటీస్ కమీషన్ చైర్మన్ డాక్టర్ కె.ఇక్బాల్ అహ్మద్ ఖాన్‌తో పాటు వైస్ చైర్మన్ డాక్టర్ ఏ.జాషువా డానియల్, సభ్యులు షేక్ సైపుల్లా(పొన్నూరు), జితేంద్ర తేజ సింగ్, సయ్యద్ హిదయతుల్లా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు.

ఎస్ఆర్ఎంకు మలేషియా విద్యార్థులు

విశాలాంధ్ర-మంగళగిరి : మలేషియాలోని యూని వర్సిటీ ఆఫ్ టెక్నోలోగి పెట్రోనాసికి చెందిన 20 మంది విద్యార్థులతో పాటు పలువురు ప్రొఫెసర్లు మంగళ, బుధవారాల్లో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీని సందర్శించారు. విదేశీ విద్యార్థులకు ఇమ్మెర్షన్ ప్రోగ్రాం కింద భారతీయ వారసత్వం, కళల్ని వివరించేందుకు ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఏడాది కిందట 'ఆదిగ్యాన్' వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. ఇందులో భాగంగా వారం రోజుల పాటు మలేషియా విద్యార్థులు డేటా ఎనాలసిస్, సమాజ్ సేవ, డిజిటల్ మార్కెటింగ్ కోర్సుల్లో శిక్షణ పొందారు. అంతేకాకుండా భారతీయ వారసత్వం, సంప్రదాయ పద్ధతులు, లలిత కళల గురించి తెలుసుకున్నారు. విజయవాడ, కొండపల్లి, మంగళగిరి ప్రాంతాల్లో పర్యటించి ధ్యానబుద్ధ ప్రాజెక్టు, ప్రకాశం బ్యారేజీ, కొండపల్లి కోటలను సందర్శించారు. ఎస్ఆర్ఎం విద్యార్థులతో సమావేశమై విద్యా బోధన, పరిశోధనాంశాల్లో మెళకువలను తెలుసుకున్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మనోజ్‌కుమార్ అరోరా, రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ప్రేమకుమార్, ఇంటర్నేషనల్ రిలేషన్స్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ నాగశ్వేత మలేషియా విద్యార్థులకు సమగ్ర వివరాలను వెల్లడించారు.

ఆకట్టుకున్న 'వివా' విజ్ఞాన ప్రదర్శన

విశాలాంధ్ర-గుంటూరు : వివా ది స్కూల్‌లో పీవైపీ(ప్రైమరీ ఇయర్స్ ప్రోగ్రామ్) విద్యార్థులు పురాతన వస్తువులు, సైన్స్, గణితశాస్త్ర నమూనాలతో కాలంతో సంభవించిన మార్పులు, సైన్స్ పురోగతిని తెలియపరుస్తూ నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శన ఆకట్టుకుంది. వివా చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ ప్రారంభించిన ఈ ప్రదర్శనలో విద్యార్థులు వారు సేకరించిన పురాతన వస్తువులు, దేశవిదేశీ కరెన్సీ, నాణేలు, స్టాంపులతో పాటు వారు రూపొందించిన సైన్స్ ప్రాజెక్ట్, గణిత నమూ నాలు ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేసి సందర్శించిన విద్యార్థులు, తల్లిదండ్రులకు వివరించారు. భారతీయ కుటుంబ వ్యవస్థను తెలియజేసేలా విద్యార్థులు రూపొందించిన వంశవృక్షం, టైటానిక్ షిప్, పురాతన వంట పాత్రలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇటీవల కాలంలో విద్యార్థులు సందర్శించిన పర్యాటక ప్రాంతాలు, వాటి విశిష్టతను తెలియజేస్తూ రాసిన వ్యాసాలు, ఫొటోలు ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. తల్లిదండ్రులు విద్యార్థుల ప్రగతిని వీక్షించారు. అనంతరం విద్యార్థులకు వివా చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎల్‌టీ కమాండర్ కెఎస్ రావు, ప్రిన్సిపాల్ సీహెచ్ సరళ, ఐబీ సమన్వయకర్త కె.మాధవి తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ పోలీస్ స్టేషన్ తనిఖీ

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు అర్బన్ పోలీస్ స్టేషన్‌ను తెనాలి డీఎస్పీ డాక్టర్ స్రవంతి రాయ్ గురువారం తనిఖీ చేశారు. స్టేషన్లోని రికార్డులు పెండింగ్ కేసుల వివరాలు కోర్టుకు పంపని రికార్డు కేసులను పరిశీలించి అనంతరం అర్బన్ పోలీస్ స్టేషన్‌లో వసతులు ఏర్పాటు తదితర విషయాలను సీఐ బాబీని అడిగి తెలుసుకున్నారు. పోలీసులు ప్రజలతో మమేకమై అన్ని వేళల్లో అందుబాటులో ఉండాలని, పోలీసు వ్యవస్థ సంస్కరణలో భాగంగా ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ అవలంబించాలని సూచించారు. అర్బన్ పరిధిలోని ఎటువంటి అవాంఛనీయ, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా సిబ్బంది విధిగా పనిచేయాలని సూచించారు. అర్బన్ ఎస్ఐ షేక్ హసిమ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ట్యాబ్‌లు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందజేస్తున్న ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలని తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి అన్నారు. సెయింట్ పాల్స్ ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో యుపి, ఉన్నత పాఠశాలల 8వ తరగతి విద్యార్థులకు గురువారం ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమం జరిగింది. మండల విద్యాశాఖాధికారి సాల్మన్‌రాజు అధ్యక్షతనలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై తల్లీదండ్రుల సమక్షలో విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, అధికారులు, విద్యార్థుల తల్లీదండ్రులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బదలీలు పారదర్శకంగా నిర్వహించాలి: ఎస్టీయూ

విశాలాంధ్ర-గుంటూరు : ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయ బదిలీలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారిని పి.శైలజను ఎస్టీయూ జిల్లా శాఖ తరపున ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించిన జీవో లోని అసంబద్ధతలను తొలగించి, సాంకేతిక సమస్యలను పరిష్కరించి బదిలీలను కొనసాగించాలని వారు వినతిపత్రం అందజేశారు. ప్రాధాన్యత క్రమంలోని అర్హులకు న్యాయం చేయాలని, అనర్హులను తొలగించాలని వారు కోరారు. సబ్జెక్ట్ కన్వర్షన్కు పునఃపరిశీలన నిమిత్తం మరో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పదోన్నతులకు విల్లింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులకు పునఃపరిశీలన నిమిత్తం మరో అవకాశం ఇవ్వాలని కోరారు. ఉపాధ్యాయుల అభ్యంతరాల పరిష్కారానికి జిల్లాస్థాయిలో గ్రీవెన్స్ కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గేరా మోహనరావు, చందా నరసింహారావు, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి యు.చంద్రజిత్ యాదవ్, జిల్లా ఆర్థిక కార్యదర్శి సీహెచ్ వెంకటేశ్వరరావు, ఎస్టీయూ నాయకులు వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. డీఈవో శైలజ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలన్నిటిని ఆన్‌లైన్ గ్రీవెన్స్ ద్వారా పరిష్కరిస్తామని తెలిపారు.

పేదల తలరాతను మార్చిన ఘనత సీఎం జగన్‌దే: అప్పిరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అందరికీ అత్యున్నత విద్యా బోధన అందుబాటులోకి తేవడం ద్వారా పేద కుటుంబాల తలరాతను మార్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు జగన్ మొక్కవోని దీక్షతో మహాయజ్ఞం చేస్తున్నట్లు తెలిపారు. అంకిరెడ్డిపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీకి గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము), జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, స్థానిక కార్పొరేటర్ శ్యామల వెంకటరమణ బ్రహ్మారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారులతో కలిసి అప్పిరెడ్డి శ్రీకారం చుట్టారు. ఆయన మాట్లాడుతూ జగన్ విద్యారంగానికి అధికంగా ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. సీతారామాంజనేయులు మాట్లాడుతూ గతంలో పేద, మధ్య తరగతి విద్యార్థులు కనీసం గైడ్‌లు కూడా కొనలేని పరిస్థితి ఉండేదని, ఇప్పటి విద్యార్థులకు ఆ దుస్థితి లేదన్నారు. జగన్ పుణ్యమా అని ప్రపంచంలోనే అత్యుత్తమమైన బైజూస్ యాప్ ద్వారా నాణ్యమైన విద్య ఉచితంగా లభిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్ మాట్లాడుతూ దేశంలోనే మిగిలిన రాష్ట్రాలకు మన విద్యావిధానం ఆదర్శంగా నిలుస్తున్నట్లు చెప్పారు. జిల్లా ఉప విద్యా శాఖాధికారి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ ఎంతో ముందు చూపుతో విద్యా ర్థులకు అందించిన గొప్ప వరమే ఈ ట్యాబ్స్ అని చెప్పారు. మండల విద్యా శాఖాధికారి ఖుద్దూస్ మాట్లాడుతూ మీ భవిష్యత్తును మీరే తీర్చిదిద్దుకునే సాధనం ఇప్పుడు మీ చేతిలో ఉన్నట్లేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మణికుమార్, గ్రామ పెద్దలు కుర్రి సాంబిరెడ్డి, పెద్ద లేళ్ళ అప్పిరెడ్డి, కుర్రి పుల్లారెడ్డి, దేవగిరి సీతారావిఎరెడ్డి, చిర్రా లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజ ల్లోకి తీసుకెళ్లాలని రాజ్యసభ సభ్యులు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ముస్తఫా కార్యాలయంలో రీజనల్ కో-ఆర్డినేటర్లతో, నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో నిర్వ హించిన సమావేశంలో అయోధ్యరామిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాల కన్నా భిన్నంగా పథకాలు అమలు జరుగుతున్నాయని, వాటిని బలంగా వినిపించటా నికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కో-ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు వైఎస్ జగన్ చెప్పిన మ్యానిఫెస్టో హామీల కన్నా ఎక్కువగా పథకాలు అమలు చేశారన్నారు. వైసీపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్యవర ప్రసాద్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు మరింత చేరువకావటానికి సచివాలయానికి ఐదుగురు గృహ సారథు లు నియమించి పర్యవేక్షిస్తున్నారన్నారు. తూర్పు నియోజకవర్గ పరిశీలకులు అడపా శేషుబాబు, మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు, డిప్యూటీ మేయర్లు బాలవజ్ర బాబు, షేక్.సజీల, మైనార్టీ సంక్షేమ శాఖ సలహాదారులు ఎస్ఎం జియావుద్దీన్, కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కోలా భవానీ, తూర్పు మహిళా నాయకురాలు నూరి ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

లాంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..

విశాలాంధ్ర-తాడికొండ : నియోజకవర్గ కేంద్రమైన తాడి కొండ, లామ్ గ్రామ లలో గురువారం టీడీపీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని పెంచిన పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. తాడికొండలో నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బూసెట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వ్యాపారస్తులను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే లాంలో షేక్ అలీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. తాడికొండలో టీడీపీ వాణిజ్య విభాగ నాయకులు ఈదర పూర్ణచంద్రరావు, నిడమానూరు వెంకటరత్నం, పొదిలి వాసు, ప్రసన్న, నెల్లూరు రాజశేఖర్ పాల్గొనగా లాంలో నియోజకవర్గ మైనార్టీ సెల్ నాయకులు షేక్ యాసిన్, దాసరి, చలపతి, కరిముల్లా గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదలకు వస్త్రాలు పంపిణీ జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఉయ్యూరు శ్రీనివాస్, ఎన్టీఆర్ ఫాన్స్-అమెరికా వారి అధ్వర్యంలో స్థానికవికాస్ నగర్ 7వ లైన్ వికాస్ గ్రౌండ్స్‌లో మధ్యాహ్నం 02.00 గంటలకు జరుగుతున్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు, సంక్రాంతి సందర్భంగా పేదలకు వస్త్రాలు, చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు హాజరుకానున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జి కోవెలమూడి రవీంద్ర (నాని) పిలుపునిచ్చారు. కోవెలమూడి రవీంద్రం, నియోజకవర్గ అబ్జర్వర్ కనకాచారి ఆధ్వర్యంలో క్లస్టర్ ఇంచార్జిలు, డివిజన్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్లు, కార్పొరేటర్ల అభ్యర్థులు, ముఖ్య నాయకుల సమావేశం గురువారం జరిగింది.

కార్యకర్తలకు అండగా కోవెలమూడి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నల్లచెరువుకు చెందిన తెలుగుదేశంపార్టీ సీనియర్ కార్యకర్త షేక్ ఉమర్ వలికి యాక్సిడెంట్ జరిగి గాయాలు పాలవగా కోవెలమూడి రవీంద్ర వారి నివాసానికి వెళ్లి పరామర్శించి మనోధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో రామరాజు, రహీమ్, రఫీ, రుస్తుంబాబు, జఫ్ఫార్ , మస్తాన్వలి, అస్మా, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-మంగళగిరి : తెలుగు జాతీయ దినపత్రిక విశాలాంధ్ర మంగళగిరి నియోజకవర్గ నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి బుధవారం మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు, సీపీఐ నియో జకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందం బ్రహ్మేశ్వరరావు, అన్నవరపు ప్రభాకర్, తాడేపల్లి విశాలాంధ్ర రిపోర్టర్ తుడిమెల్ల రాంబాబు, మంగళగిరి రిపోర్టర్ సాయి చంద్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పొన్నూరు రోడ్డులోని ఆంధ్రప్రదేశ్ మైనార్టీ గురుకుల బాలికల పాఠశా లల్లో గురువారం మైనార్టీ ప్రభుత్వ సలహాదారులు ఎస్ఎం జియావుద్దీన్‌తో కలిసి ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా 8వ తరగతి విద్యార్థినులకు ట్యాబ్‌లు అందజే శారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించే దిశగా వైసీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని కొనియాడారు.

విద్యార్థులకు మెడికల్ కిట్లు పంపిణీ..

శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థాన కమిటీ చైర్మన్ దేవరశెట్టి సత్యనారాయణ మనవడు కౌస్తుబ్ పుట్టినరోజు సందర్భంగా అంజుమన్ ఇ-ఇస్లామియా పాఠశాలలో విద్యార్థులకు మెడికల్ (కరోనా కిట్లు)కిట్లు ఎమ్మెల్యే ముస్తఫా అందజేశారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ కార్యదర్శి సలామ్, కమిటీ సభ్యులు హిదాయత్, తూర్పు మహిళా నాయకురాలు నూరి ఫాతిమా, ప్రధానోపాధ్యాయురాలు షాహినా, కొత్తపేట శివాలయం చైర్మన్ సతీష్ తదితరులు ఉన్నారు.

ఈడబ్ల్యూఎస్ అంబేద్కర్ భావజాలలకు వ్యతిరేకం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: కేంద్ర ప్రభుత్వం 103 ఎమైన్మెంట్ చేసి బీసీ కులాలను మోసం చేసే విధంగా అగ్రకులాలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఇవ్వడం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భావజాలాలకు వ్యతిరేకం అని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతికుమార్ అన్నారు. గురువారం చుట్టగుంటలోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పది కులాలు కూడా లేని ఓసీలకు ఈడబ్ల్యూఎస్ 10శాతం రిజర్వేషన్లు, 149 కులాలకు 27 శాతం రిజర్వేషన్లు ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. అలాగే బీసీ కార్పొరేషన్ నిధులు నిర్వీర్యం అయిపోతున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లా, నియోజకవర్గంలో బీసీ సభలు పెట్టి బీసీలకు జరుగుతున్న అన్యాయలను బీసీలకు తెలియజెస్తామని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు ప్రతి జిల్లాలో 50శాతం అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. జనవరి 3వ సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకోవాలని క్రాంతి కుమార్ పిలుపునిచ్చారు. బీసీ రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పాల రాజ్ కిరణ్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంత రావు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా జనం పార్టీ : రవిబాబు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నీతి, నిజాయితీలే ప్రమాణికంగా మనీ, మాఫియాతో పనిలేని ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా జనంపార్టీ రూపొందుతుందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తెనాలి రవిబాబు తెలిపారు. గురువారం స్థానిక బీసీ హాస్టల్‌లోని సమావేశ మందిరంలో జరిగిన అణచబడిన వర్గాల రాజకీయ చైతన్య సదస్సులో రవిబాబు మాట్లాడుతూ ప్రస్తుతం ధనబలం కలిగిన కార్పొరేట్లు రాజకీయాలను శాసిస్తున్నారని, నీతి, నిజాయితీ సమ సమాజ సేవా ధృక్పదం కలిగిన వ్యక్తులకు అవకాశం లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంభం అనంద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను రూ.33వేల కోట్లు తన స్వంత పథకాలకు తరలించి దళిత, ఆదివాసీలకు అన్యాయం చేశారన్నారు. కరెంట్ బిల్లు ఎక్కువగా వస్తుందని వృద్ధులు, వితంతువులు, వికలాంగుల పెన్షన్‌లు తీసివేసి వారికి తీరని ద్రోహం చేస్తున్నారని, తత్ఫలితంగా పెన్షన్ లేని పరిస్థితులతో ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో జగన్‌ను ఓడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్యక్షుడు చింతపల్లి రాజు, సత్తెనపల్లి అధ్యక్షుడు మురికిపూడి బాజీ, నేలటూరి కోటమ్మ, దిగుమర్తి కరుణమ్మ, కొమ్ము రమణ, కాళహస్తి, యేసు, సాంబ్రాజ్యం, నీలాంబరం, ఈగ రాధాకృష్ణ, ఆదిపూడి ధనలక్ష్మి, సుధాకర్, అమర్తలూరి వెంకటేశ్వరరావు, కంభం పాల్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు యువత క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-తాడికొండ : నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చిగురుపాటి అను ఆధ్వర్యంలో తెచ్చిన క్యాలెండర్‌ను గుంటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కంచర్ల శివరామయ్య, మద్దిరాల మ్యాని, పుట్టి పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **MADHUSUDHANA RAJU CHAKARAVARAM** (Old Name), S/o. CHAKRAVARAM VENKATAPPALARAJU, R/o. D.No.24-26-68, Indiragandhi Nagar 15/2th Line, Nallacheruvu, Guntur - 522003, Guntur District, A.P., have changed my name to **CHAKRAVARAM MADHUSUDHANA RAJU**. Hereafter my name is known as **CHAKRAVARAM MADHUSUDHANA RAJU**.

CHANGE OF NAME

I, **CHAKARAVARAM NAGAVARDHANA RAJU** (Old Name), S/o. MADHUSUDHANA RAJU CHAKRAVARAM, R/o. D.No.24-26-68, Indiragandhi Nagar 15/2th Line, Nallacheruvu, Guntur - 522003, Guntur District, A.P., have changed my name to **NAGA VARDHAN RAJU CHAKRAVARAM.** Hereafter my name is known as **NAGA VARDHAN RAJU CHAKRAVARAM.**

CHANGE OF NAME

I, **MALLESWARY CHAKARAVARAM** (Old Name), W/o. CHAKRAVARAM MADHUSUDHANA RAJU, R/o. D.No.24-26-68, Indiragandhi Nagar 15/2th Line, Nallacheruvu, Guntur - 522003, Guntur District, A.P., have changed my name to **CHAKRAVARAM MALLESWARI**. Hereafter my name is known as **CHAKRAVARAM MALLESWARI.**

P.N.C & K.R. COLLEGE OF P.G. COURSES

Palnadu Road, **NARASARAOPET.** Palnadu Dist - 522 601.

Cell : **9705729029, 9848484202** **www.pnckr.com**

SPOT ADMISSIONS IN M.SC. CHEMISTRY & M.SC., COMPUTER SCIENCE COURSES FOR ACADEMIC YEAR 2022-2023

A few left over seats in M.Sc. (Computer Science), and M.Sc., Chemistry are available for conduct of Spot Admissions on **03-01-2023 (Tuesday)**. Candidates who have not taken admission so far are only eligible. Interested candidates should bring all the original certificates (SSC, Inter & Degree), Caste Certificate, Study certificate, and Aadhar / Any Govt. ID proof.

Place : Narasaraopet
Date : 30-12-2022

- Dr. M.Prem Chand, M.D., D.M.
Secretary & Correspondent

సమన్వయంతో పనిచేయాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థ, సచివాలయ కన్వీనర్లు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే శంకరరావు అన్నారు. అచ్చంపేట సాయిబాబా కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రసంగించారు. ప్రతి ఇంటికి సంక్షేమ సాయం అందించడంతో వీరి పాత్ర చాలా కీలకమైందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేయాలని కోరారు. ప్రతిపక్ష నేత సచివాలయ వ్యవస్థను, వలంటీర్ వ్యవస్థను కించపరిచేలా మాట్లాడారని గుర్తుచేశారు. కానీ కొవిడ్ కష్టకాలంలో వలంటీర్లు చేసిన సేవలు ప్రజలను రక్షించాయన్నారు. ప్రతి ఇంట్లో వలంటీర్లు కుటుంబసభ్యులుగా మారిపోయారన్నారు. గత ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోతే.. మన ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తోందన్నారు. పెదకూరపాడు అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. మూడేళ్లలో నియోజకవర్గంలో 90 శాతం రోడ్లు బాగు చేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతిఒక్కరూ కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సాయిరెడ్డి, విజయ ప్రతాపరెడ్డి, నేలూరి చంద్రబాబు, రామనాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అభివృద్ధి సాధించాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకుని సాంకేతికంగా అభివృద్ధి సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని వేల్పూరు, పోట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యా విప్లవానికి జగన్‌మోహన్ రెడ్డి నాంది పలికారన్నారు. ప్రభుత్వ స్కూల్స్‌లో ఆధునిక టెక్నాలజీతో విద్యా బోధన చేస్తున్నారన్నారు. శావల్యాపురం సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్య మాట్లాడుతూ పేద పిల్లలు కూడా చదువుకునేందుకు చేయూతనిస్తూ ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కనిగిరి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ మారాసు రామయ్య, వైసీపీ నాయకులు గుత్తా కోటేశ్వరరావు, తుమాటి కబ్బారావు, ముంద్రు రాఘవరావు, నాగులపాటి శ్రీనివాసరావు, గుత్తా నాగరాజు, సూరాబత్తుని కృష్ణారావు, ఆలపాటి సాంబశివరావు, సూరాబత్తుని నాగరాజు, వివేకానంద యూత్ సభ్యులు చలపతిరావు, విద్యా కమిటీ చైర్మన్ పల్లపాటి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్వామివారికి బంగారు బొట్టు, వెండి నామాల బహూకరణ

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కోటప్పకొండపై స్వయంభువుగా వెలిసి ఉన్న శ్రీ త్రికూటేశ్వర స్వామి వారి దేవస్థానంలో గురువారం శ్రీ స్వామివారి భక్తులు, నరసరావుపేట వాస్తవ్యులు డాక్టర్ కట్టా రమేష్ బాబు, డాక్టర్ చారులత వార్ల కుమార్తె మరియు అల్లుడు అమెరికా వాస్తవ్యులు డాక్టర్ దేవినేని ప్రవీణ్, డాక్టర్ సాయి రమ్య బంగారము-వెండి అడ్డ బొట్టు (సుమారు 1 కేజి 250 గ్రాముల వెండి, 100 గ్రాముల బంగారం) స్వామివారికి బహుకరించారు. వీటి విలువ సుమారు 6లక్షల50వేల రూపాయలు ఉంటుందని శ్రీ స్వామివారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి తెలిపారు. దాతలకు శ్రీ స్వామివారి శేష వస్త్రములు, స్వామివారి ఫోటో, తీర్థప్రసాదములను బహుకరించారు. ముక్కు వెంకటేశ్వర రెడ్డి, మట్ల లింగారెడ్డి, పొన్నపాటి ఈశ్వర్ రెడ్డి, డాక్టర్ మోహన్ శేషప్రసాద్, రఘురామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన 20 కుటుంబాలు

విశాలాంధ్ర-దుర్గి : మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం రాజానగరం గ్రామానికి చెందిన టీడీపీ 20 కుటుంబాల వారిని మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వైసీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాతవత్ తావుర్యా నాయక్, నాగేశ్వరావు నాయక్, పీకిభాయ్, బికరీ నాయక్, సోమల నాయక్, వీరితోపాటు మరో 10 కుటుంబాల వారు మాచర్ల ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం టీడీపీని వీడి వైసీపీలోకి చేరారు. తావుర్యా నాయక్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు మెచ్చి పార్టీ కండువా కప్పుకున్నామన్నారు. వైసీపీ నాయకులు గుండాల వెంకటరామయ్య, సర్వేశ్వరావు పాల్గొన్నారు.

కరోనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : నాలుగో విడత కరోనా వైరస్ వ్యాప్తి చెందితే తట్టుకునే విధంగా ఏరియా వైద్యశాల వైద్యులు, సిబ్బంది పూర్తిస్థాయిలో అప్రపత్తంగా ఉండాలని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అప్రమత్తం చేశారు. గురువారం ఏరియా వైద్యశాల సమావేశ మందిరంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ కొవిడ్ వైరస్ మళ్లీ వ్యాప్తి చెందితే వైద్యశాలో ఎన్ని బెడ్స్ అవసరమవుతాయి... ఎన్ని ఉన్నాయి..? ప్రాణవాయు ఉత్పత్తి కేంద్రాలు ఎన్ని ఉన్నాయి? ఎన్ని పనిచేస్తున్నాయని సూపరింటెండెంట్ వెంకట్రావును ఆరా తీశారు. ఆక్సిజన్ ప్లాంట్‌ల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ వెంకట్రావు సమాధానమిస్తూ కొవిడ్ వస్తే అందరం సంసిద్ధంగా ఉన్నామన్నారు. రెండు ప్రాణవాయువు ఉత్పత్తి కేంద్రాలు పనిచేస్తున్నామని, 87 ఆక్సిజన్ బెడ్స్ ఉన్నాయని వివరించారు. హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లా డుతూ దాతలు, ప్రభుత్వ సహకారంతో మొత్తం 56 ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు అందుబాటులో ఉన్నాయని, పూర్తిస్థాయిలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని, ఎలాంటి పరిస్థితిని అయినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని వైద్యాధికారులు, అభివృద్ధి కమిటీ సభ్యులు వివరించారు. కార్యక్రమంలో వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ సయ్యద్ కాజా, ఏపీ ఎమ్మెస్ ఐడి ఈఈ శ్రీధర్, డీఈ భాగ్యలక్ష్మి, ఆర్ఎంవో శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ల నిలుపుదల నిర్ణయాన్ని విరమించుకోవాలి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సామాజిక పెన్షన్లు తగ్గించుకునేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని విరమించుకోవాలని జై భీమ్ భారత్ పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయ్ కుమార్ సూచించారు. గురువారం స్థానిక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ బిల్లులు, ఇంటి విస్తీర్ణం పెరిగిందనో తదితర కారణాలను సాకుగా చూపించి మొన్నటి వరకు అర్హత కలిగిన వారు ఇప్పుడు అనర్హులని నోటీసులు పంపటం ఏంటని ఆయన ప్రశ్నించారు. వాస్తవాలను గ్రహించకుండా ఇటువంటి చర్యలకు పాల్పడటం సమంజసం కాదన్నారు. జనవరి నెల నుంచి కొత్త పెన్షన్లు మంజూరు చేయడం కోసం ఉన్న పెన్షన్లు రద్దు చేయడం వలన లక్షలాది కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫించన్లను రద్దు చేస్తే సహించేది లేదని వారికి మద్దతుగా తమ పార్టీ పోరాడుతుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బాదినీడి శ్రీనివాస్ యాదవ్, మాంతగి సుధాకర్ రావు, పద్మారావ్, సైదా, కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

విశాలాంధ్ర-నరసరావుపేట: అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ అంజి రెడ్డి హాస్పిటల్ యాజమాన్యం పల్నాడు జిల్లా ప్రజల ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ ఉచితంగా గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్లో డాక్టర్ కోట శబరి గిరీష్ ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ ఆధ్వర్యంలో 100 క్యాట్ ల ప్రొసీజర్ పూర్తి చేసిన సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గురు వారం ఎమ్మెల్యే ప్రారంభించారు. హైదరాబాద్ అపోలో హాస్పిటల్స్ వైద్య బృందం కార్డి యోతోరాసిక్ సర్జన్ డాక్టర్ గోపాలకృష్ణ గోకలే వైద్య బృందం సంయుక్తంగా నిర్వహించారు. 250 మంది రోగులు ఈ వైద్య శిబిరంలో పాల్గొని గుండె జబ్బుల పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజిరెడ్డి హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : అచ్చంపేట మండల పరిధిలోని చెరుకుపాలెం గ్రామంలో గురువారం అంగన్‌వాడి కార్యకర్తలకు సెక్టార్ మీటింగు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీదేవి బాల త్రిపుర సుందరి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అంగన్‌వాడీ కార్యకర్తలు సమయపాలన, విధినిర్వహణలో సక్రమంగా పని చేయాలని ఆమె అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రతి చిన్నారిని అంగన్‌వాడీలో చేర్చే విధంగా ఏ రోజుకి ఆ రోజు సర్వే నిర్వహించి చిన్నారులను అంగన్‌వాడీ స్కూలుకు చేర్చే విధంగా కృషి చేయాలన్నారు. ఎప్పటికప్పుడు రికార్డులను సక్రమంగా చూసుకోవాలని ఆమె సూచనలు సలహాలు ఇచ్చారు. సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఎస్సై వెంకటరమణను కలిసిన ఈవో

విశాలాంధ్ర-దుర్గి: మండల పరిధిలోని నిదానంపాడు శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు గురువారం ఎస్సై వెంకటరమణను మర్యాద పూర్వకంగా కలిచారు. ఈ సందర్భంగా ఈవో పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఎస్సైను పట్టు టవల్‌తో సన్మానించారు.

మహాత్మాగాంధీ హాస్పిటల్‌లో నూతన వైద్య విధానం

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని మహాత్మా గాంధీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ప్రాణాంతకమైన గుండె జబ్బుతో ఇబ్బంది పడే వారికి అత్యాధునిక ఐవియుఎస్-ఎఫ్ఎఫ్ఆర్ వైద్య పరీక్ష ద్వారా ప్రాణాలను కాపాడే వైద్య విధానం అందుబాటులోకి వచ్చిందని ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ విధానం ద్వారా స్టంట్ అమర్చి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడవచ్చన్నారు. కోటి రూపాయలు విలువగల ఈ పరికరాన్ని ఇటీవల గుండె వైద్య నిపుణులు డాక్టర్ గోపాలకృష్ణ ప్రారంభించారని, రాజారావు అనే 78 ఏళ్ల వయసుగల వ్యక్తికి ఈ వైద్య విధానంలో స్టంట్ అమర్చమన్నారు. ఈ విధానంలో మున్ముందు ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు.

విద్యారంగంలో సమూల మార్పునకు శ్రీకారం

విశాలాంధ్ర-రొంపిచర్ల: రాష్ట్రంలో విద్యారంగంలో సమూల మార్పునకు ముఖ్యమంత్రి జగన్ శ్రీకారం చుట్టారని నరసరావుపేట ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో గురువారం మండలంలో అన్ని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలల్లో 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిల్లి ఓబుల్ రెడ్డి, ఎంపీపీ గడ్డం బాలనాగమ్మ, ఎంఈఓ కె.పి.బాబురెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ పచ్చవ రవీంద్రబాబు, మాజీ సర్పంచులు గెల్లి చినకోటిరెడ్డి, పడాల చక్రారెడ్డి, వైస్ ఎంపీపీ తన్నీరు శ్రీనివాసరావు, వైసిపి మండల నాయకులు గడ్డం వెంకట్రావు, చపారపు సంజీవరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పథకాలు ప్రజలకు చేరువ చేయాలి

విశాలాంధ్ర-వినుకొండ : ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు మరింతగా చేరువ చేయాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తెలిపారు. నూతనంగా నియమించిన సచివాలయ కన్వీనర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినుకొండ పట్టణంలో 12 సచివాలయాలకు గాను 36 మంది సచివాలయ కన్వీనర్లు, వినుకొండ రూరల్ మండలంలో 15 సచివాలయాలకు గాను 45 మంది సచివాలయ కన్వీనర్లను నియమించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. జనవరి నుంచి రూ.2750 పెంచి ఇస్తున్నారన్నారు. రాష్ట్రంలో కనీవినీ ఎరుగని విధంగా అమలవుతున్న సంక్షేమాభివృద్ధి పథకాలకు పార్టీ బలం కూడా తోడైతే వచ్చే ఎన్నికల్లో మన గెలుపు మరింత సులువవుతుందని తెలిపారు. సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు ఊరి ముఖ్య నాయకులతో కలిసి తర్వాత ప్రతి 50 ఇళ్ళ క్లస్టర్‌కు ఒక పురుషుడు, ఒక మహిళ చొప్పున ఇద్దరు గృహ సారథుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. అన్ని సచివాలయాల పరిధిలో పార్టీ కార్యక్రమాలు చురుగ్గా కొనసాగడానికి వీరు ఉపయోగపడతారని అన్నారు.

సక్రమంగా పథకాలు అమలు చేయాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల : ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయవలసిన బాధ్యత గ్రామ వలంటీర్లదేనని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో గురువారం మండలంలో గ్రామ వలంటీర్లకు, గ్రామసచివాలయ కన్వీనర్లకు సమీక్ష సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలుచేయలేనన్ని సంక్షేమ పథకాలను ముఖ్య మంత్రి జగన్ అమలు చేస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శమన్నారు. గ్రామ వలంటీర్లు ప్రభుత్వమునకు, ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలని అన్నారు. గ్రామ వలంటీర్లు తమకు కేటాయించిన ఇళ్ళకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. గ్రామ వలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ సచివాలయాల కన్వీనర్లు ప్రజలకు, అధికార్లకు, ప్రజాప్రతినిధులకు నిత్యం అందుబాటులో ఉండాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ మరలా ముఖ్యమంత్రి అయ్యేందుకు సమిష్టిగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు ఆతుకూరి ఆంజనేయులు, జడ్పీటీసీ పిల్లి ఓబుల్ రెడ్డి, ఎంపీపీ గడ్డం బాలనాగమ్మ, మార్కెట్ యార్డు ఛైర్మన్ పచ్చవ రవీంద్రబాబు, తహశీల్దార్ జె.శ్రీనివాసరావు, ఎండీఓ కె.మ్యాథ్యూబాబు, వైస్ ఎంపీపీ తన్నీరు శ్రీనివాసరావు, గ్రామ మాజీ సర్పంచులు గెల్లి చినకోటిరెడ్డి, పడాల చక్రారెడ్డి, వైసీపీ నాయకులు గడ్డం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుల అభివృద్ధికి విశాలాంధ్ర కృషి

విశాలాంధ్ర-నూజెండ్ల : శ్రామికులు, సామాన్యుల పక్షాన నిలచి వారి అభివృద్ధికి విశాలాంధ్ర దినపత్రిక కృషి చేస్తోందని ఎంపీడీవో జిలాని భాష అన్నారు. మండల కేంద్రమైన నూజెండ్ల ఎంపీడీవో కార్యాలయంలో గురువారం విశాలాంధ్ర 2023 క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక కర్షక పక్షాన నిలుస్తున్న విశాలాంధ్ర దినపత్రిక 2023 నూతన క్యాలెండర్ తీసుకురావడం అభినందనీయమన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళుతూ సమస్యల పరిష్కారానికి తన వంతు పాత్ర పోషిస్తున్న విశాలాంధ్ర దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. విశాలాంధ్ర ప్రజల సమస్యలను అన్ని కోణాల్లో ప్రజలకు, ప్రభుత్వానికి వారిధిగా ఉండి తెలియజేయడంలో ముందుంటుందన్నారు. విశాలాంధ్ర దినపత్రిక ప్రజల పక్షాన అనేక కథనాలు ప్రచురిస్తుందని కొనియాడారు. తెలుగు ప్రజల జాతీయాభిమానాన్ని, ఆకాంక్షలనూ ప్రతిబింబిస్తూ ప్రజాభిమానం పొందిన పత్రిక విశాలాంధ్ర మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, కంప్యూటర్ ఆపరేటర్ కృష్ణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ పెన్షన్ ఇవ్వాలి..

విశాలాంధ్ర-గురజాల : రాష్ట్ర ప్రభుత్వం వివిధ కారణాలు చూపి లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించిన అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాల్సిందేనని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కటికం అంకారావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సామాజిక పెన్షన్లు తొలగించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కసరత్తులు పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేసే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల మంది లబ్ధిదారులకు పొంతన లేని కారణాలతో నోటీసులు మంజూరు దారుణమైన చర్య అన్నారు. పెన్షన్ పెంచుతున్నాం కాబట్టి లబ్ధిదారుల సంఖ్య తగ్గించాలని చూడటం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. మూడు సంవత్సరాల నుంచి పెన్షన్ తీసుకుంటున్న వారు ఇప్పుడు ఉన్నట్టుండి అనర్హులు ఎలా అయ్యారో తెలియజేయాలన్నారు. లబ్ధిదారుల సంఖ్య తగ్గించుకునే ఆలోచన విరమించుకోవాలని లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో ప్రజలే మీకు తగిన గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి దుదేకుల ఖాసీంసైదా, వెంకట్, తేజ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయంలో ఆధార్ సేవలు ప్రారంభం

విశాలాంధ్ర-రెంటచింతల: రెంటచింతలలో నూతనంగా సచివాలయం-1లో ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రం సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైస్సార్సీపీ మండల కన్వీనర్ పూజల రామయ్య అన్నారు. ఆధార్ అనేది ప్రతి ఒక్కరికి తప్పనిసరి అని ప్రభుత్వం అందించే ఏ పథకానికైనా ఆధార్ తప్పనిసరిగా ఉండాలని ఈ సందర్భంగా గుర్తు చేసారు. కార్యదర్శి కోటేశ్వరరావు, వెల్ఫేర్ సురేష్, డిజిటల్ అసిస్టెంట్ సరస్వతి, విఆర్ఓ ప్రవీణ, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

విశాలాంధ్ర-గురజాల: పట్టణంలోని కారంపూడి రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ గోవింద మాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం నిర్మాణం నిమిత్తం పట్టణానికి చెందిన అయినాల శ్రీనివాసరావు, చంద్రమ్మ దంపతులు 10 లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు. రూ.10,10,116ల మొత్తాన్ని గురువారం ఆలయ కమిటీకి అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు డాక్టర్ మధుకర్ రెడ్డి, సీతారావమ్మ, డాక్టర్ పి.శివన్నారాయణ, తిలక్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

వైసీపీ పాలనలో అంధకారంలోకి రాష్ట్రం

విశాలాంధ్ర-శావల్యాపురం: వైసీపీ పాలనతో రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిపోయిందని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అన్నారు. మండలంలోని వేల్పూరు గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు గుంటూరు సాంబశివరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జీవీ పాల్గొని ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంచుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పారా హైమావతి, మండల పార్టీ అధ్యక్షులు గుంటూరు సాంబశివరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎగినాటి తిరుపతిరావు, పార్టీ నాయకులు బొల్లా పేరయ్య, గడిపూడి విశ్వనాదం, గోరంట్ల హనుమంతరావు, కల్లూరి వెంకటేశ్వర్లు, దొడ్డా ఏడుకొండలు, బోయపాటి కోటేశ్వరరావు, సాదినేని కృష్ణమూర్తి, పావులూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి అరెస్టులు అన్యాయం

విశాలాంధ్ర - భట్టిప్రోలు : సీపీఐ నాయకులకు అర్ధరాత్రి ముందస్తు నోటీసులు జారీ చేసి అరెస్టులు చేయడం అన్యాయమని ఆ పార్టీ బాపట్ల జిల్లా కమిటి సభ్యులు గొట్టుముక్కల బాలాజీ అన్నారు. గురువారం భట్టిప్రోలులో విలేకరులతో మాట్లాడుతూ సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో విజయవాడలోని ఎ.పి. గవర్నర్ నివాసం వద్ద నిర్వహించతలపెట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొనరాదని నోటీ సులు ఏమిటని ప్రశ్నించారు. బుధవారం రాత్రి 11 గంటల సమ యంలో పోలీసులు తనకు నోటీసు జారీ చేశారన్నారు. ప్రజా స్వామ్యంలో ప్రజల హక్కులను పాలక ప్రభుత్వాలు అణచివేస్తున్నా యని బాలాజీ అగ్రహం వ్యక్తం చేశారు.

ఒకే పళ్లెంలో ఇద్దరు విద్యార్థుల భోజనం

పేరలి జిల్లా పరిషత్ పాఠశాలలో పరిస్థితి
దాతలు సాయం చేయాలని వినతి

విశాలాంధ్ర - కర్లపాలెం : మండ లంలోని పేరలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో ఒకే పళ్లెంలో ఇద్దరు విద్యార్థులు భోజనం చేస్తున్న పరిస్థితి నెలకొంది. పాఠశాలలో అందించే జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన సమయంలో పళ్లాలు లేక ఒక పళ్లెంలో ఇద్దరూ చొప్పున అన్నం తింటున్నారు. కొంతమంది విద్యార్థులు ఇంటి దగ్గర నుంచే చిన్న బాక్స్‌లు తెచ్చుకుంటుండగా సాంబారు పోసుకుని తినేటప్పుడు కాలుతున్నట్లు తెలిపారు. దాతలు స్పందించి దాతృత్వంతో పాఠశాలకు 250 భోజనం చేసే పళ్లాలు అందించాలని కోరుతున్నారు.

విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలి

విశాలాంధ్ర - కర్లపాలెం : విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలని ఎంపీపీ యారం వనజ తెలిపారు. మండలంలోని పేరలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సర్పంచ్ మల్లెల ఆదాం, ఎంపీపీడీవో ఎలీషాబాబుతో కలిసి జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి రుచి చూశారు. ఈ సందర్భంగా ఎంపీపీ వనజ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని మెనూ ప్రకారం కేటాయించిన కూరలను వండాలన్నారు. పిల్లలకు అందించే భోజనం విషయంలో రాజీ పడితే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ సలగల ధర్మేంద్ర, ఉపాధ్యాయులు ఉన్నారు.

విమానాలు దిగేందుకు ఎమెర్జెన్సీ ల్యాండ్ ఫెసిలిటీ

విశాలాంధ్ర - బాపట్ల : విపత్తు సమయాల్లో అత్యవసర పరిస్థితులలో విమానాలు కిందకు దిగడానికి జాతీయ రహదారిపై నిర్మించిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ త్వరలో ప్రారంభించనున్నట్లు కలెక్టర్ కె.విజయకృష్ణన్ తెలిపారు. జిల్లాలోని కొరిశపాడు మండలం పిచ్చికలగుడిపాడు వద్ద జాతీయ రహదారిపై నిర్మించిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ ప్రాంతాన్ని కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ వకుల్ జిందాల్, ఎయిర్ ఫోర్స్ కమాండర్ వి.ఎంరెడ్డిలు ట్రయిల్ రన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై నిర్మించిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ ప్రాంతం బాపట్ల జిల్లాలో ఏర్పాటవటం సంతోషంగా ఉందన్నారు. ఎమర్జెన్సీ ల్యాడింగ్ భవిష్యత్తులో ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. త్వరలో ప్రధాని మోడీతో ప్రారంభించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. భవిష్యత్తులో అత్యవసర సమయాలలో విమానయాన సేవలు అందేలా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ వైమానిక దళ కమాండర్ చౌదరి, జిల్లా ఎస్.పి వకుల్ జిందాల్, జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె శ్రీనివాసులు చీరాల ఆర్డీవో పి.సరోజిని, జాతీయ రహదారుల పిడి గోవర్ధన్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక విద్య అందించటమే జగన్ లక్ష్యం

విశాలాంధ్ర - కర్లపాలెం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సాంకేతిక విద్య అందించాలనే లక్ష్యంతో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నారని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. పేరలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మేనమామలా విద్యార్థుల కోసం సీఎం జగన్ ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యారం వనజ, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ మల్లెల ఆదాం, ఉపాధ్యక్షులు కాగిత బుల్లియ్య, పందరబోయిన సుబ్బారావు, పేరలి విద్యా కమిటీ చైర్మన్ సలగల ధర్మేంద్ర, యాజలి సర్పంచ్ నాదేండ్ల భానుప్రసాద్, సొసైటీ చైర్మన్ మరకా పెద్దబ్బాయి తదితరులున్నారు.

సాంకేతిక విద్యపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : సాంకేతిక విద్యపై ప్రతి విద్యార్థి పరిజ్ఞానం తెలుసుకోవాలని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. మండల కేంద్రమైన పిట్టలవానిపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక విద్యలో రాష్ట్ర ప్రభుత్వం ట్యాబ్‌లను పంపిణీ చేశారన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో పాఠశాలకు వచ్చి చదువుకోవాలన్నారు. నాడు నేడు కింద ప్రతి పాఠశాల రూపకల్పన చేస్తున్నట్టు చెప్పారు. విద్యార్థులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యా బోధన చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా మన ప్రభుత్వం విద్య పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అయన తెలియజేశారు. మండల ఎంపిపి షేక్ బాజీ, రాష్ట్ర రహదారుల డైరెక్టర్ అహమ్మద్ హుస్సేన్, బాపట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మండే విజయ్ కుమార్, జడ్పిటిసి సురేఖ విజయ్,మండల సర్పంచులు ఎంపీటీసీలు, ఎంఈఓ వెంకటేశ్వరరావు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

ట్రయిల్‌రన్‌కు భారీ బందోబస్తు

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలోని కొరిశపాడు మండలం పిచ్చికలగుడిపాడు వద్ద జాతీయ రహదారి 16 పై 4.1 కి.మిల మేర నిర్మించిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీపై భారత వైమానిక దళం అధికారులు గురువారం విమానాల ట్రైల్ రన్ నిర్వహించారు. ట్రయిల్ రన్‌కు జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ నేతృత్వంలో 200 మంది పోలీస్ అధికారులు పటిష్ట బందోబస్తు నిర్వహించి గుంటూరు వైపు - ఒంగోలు వచ్చే ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్‌ను అద్దంకి వైపు దారి మళ్లించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో విమానాలు కిందకు దిగడానికి 16 నెంబర్ జాతీయ రహదారిపై నిర్మించిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ ప్రాంతంలో నిర్వహించిన ట్రయిల్ రన్ విజయవంతం కావటం సంతోషంగా ఉందన్నారు. రన్‌వే చుట్టుపక్కల ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసి విమాన వైమానిక దళం ఎయిర్ క్రాఫ్ట్‌ల ల్యాండింగ్ విజయవంతం కావటానికి ప్రజలు, వాహనదారులు సహకరించారన్నారు. ఈ కార్యక్రమంలో వాయిసేన అధికారి వి.ఎం.రెడ్డి , భారత వైమానిక దళం గ్రూప్ కెప్టెన్ ఆర్ఎస్ చౌదరి, బాపట్ల,ప్రకాశం కలెక్టర్లు విజయకృష్ణన్, కె.ఎస్ దినేష్ కుమార్, జిల్లా ఎస్.బి సీఐ ఏ.శ్రీనివాస్, రూరల్ సీఐ రోశయ్య, అధికారులు పాల్గొన్నారు.

పెత్తనం చేయకుండా బాధ్యతగా పనిచేయాలి

విశాలాంధ్ర - కర్లపాలెం : ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన సచివాలయ కన్వినర్లు పెత్తనం చేయకుండా బాధ్యతగా పనిచేసి ప్రభుత్వ పథకాలు అందరికి చేరేలా చూడాలని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గురువారం సచివాలయం కన్వీనర్లకు, గ్రామ వాలంటీర్లకు సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ సీఎం జగన్ పేద ప్రజల అభ్యున్నతికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించటంతో పాటు గత ప్రభుత్వ లోపాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల వాగ్దానాలను అమలు చేయకుండా తుంగలో తొక్కారని ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల వాగ్దానాలను 98శాతం అమలు చేశారని కోన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యారం వనజ, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పందర బోయిన సుబ్బారావు, కాగిత బుల్లియ్య, సర్పంచ్ నక్కా లలితకుమారి, అక్కల శ్రీనివాసరెడ్డి, నాదెండ్ల భాను ప్రసాద్, ఎంపీటీసీలు ఆసిఫ్ అలీ, పులుగు సుబ్బారెడ్డి, రాతంశెట్టి లక్ష్మణరావు, నాయకులు యల్లావుల ఏడుకొండలు, బన్నారావూరి శ్రీనివాసరావు, పఠాన్, మార్పు బెనర్జీ, కంకిపాటి నాగరాజు తదితరులు ఉన్నారు.

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

విశాలాంధ్ర-మంగళిరి : ఎన్ఆర్ఐ హాస్పిటల్ వద్ద నుంచి ఎన్ఆర్ఐ వై జంక్షన్ వద్ద వరకు సుమారు 350 మీటర్ల రోడ్డు విస్తరణ పనులను కార్పొరేషన్ అధికారులు సుమారు రూ.20 లక్షల వ్యయంతో చేపట్టారు. ఈ సందర్భంగా గురువారం ఎమ్మెల్యే ఆర్కే ఈ రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు.

సీపీఐ నేత నాగాంజనేయులుకు నోటీస్

విశాలాంధ్ర-రేపల్లె : సీపీఐ పిలుపు మేరకు ఈ నెల 29వ తేదీన తలపెట్టిన రాష్ట్ర గవర్నర్ బంగ్లా ముట్టడి కార్యక్రమంలో పాల్గొనేందుకు పోలీస్ అనుమతులు లేవని సీపీఐ బాపట్ల జిల్లా కార్యదర్శి నాగాంజనేయులకు నోటీస్ అందజేశారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

విశాలాంధ్ర - నిజాంపట్నం : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి డిజిటల్ విద్యాబోధనకు శ్రీకారం చుట్టారని అముదాలపల్లి సర్పంచ్ నర్రా వెంకమ్మ, ఉప సర్పంచ్ ఎం.నాగపావని అన్నారు. మండలంలోని అముదాలపల్లి పంచాయతీ లోని కోమరవోలు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు గురువారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ సబ్జెక్టుతో కూడిన సాంకేతిక పరమైన నాణ్యమైన విద్యను అందించేందుకు ట్యాబ్‌ల పంపిణీని ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.చిన్నకోటేశ్వరరావు, గ్రామ పెద్దలు వై.నాగేశ్వరరావు ఎస్ఎంసీ చైర్మన్ ఎం.రాజా సురేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయం

విశాలాంధ్ర-వెల్దుర్తి : మండల కేంద్రంమైన వెల్దుర్తి చెందిన పలు ఎస్సీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీ యువజన నాయకుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నాయి. గ్రామానికి చెందిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదలకు ఇస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైసీపీ తీర్థం పుచ్చుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల పక్షపాతని, ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకురావడమే కాకుండా, వారి బాగోగులకు ఎన్నో విధాల చర్యలు తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జూలకంటి వీరారెడ్డి, చింత ఆదినారాయణ, పులుసు నారాయణరెడ్డి తదితరులున్నారు.

సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-నూజెండ్ల: ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు విద్యార్థులు సద్విని చేసుకుని ఉన్నత విద్యావంతులు కావాలని ఆయుష్ వైద్యాధికారి ఆర్ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ములకలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ట్యాబ్స్ పంపిణి కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఆర్ శ్రీనివాస్ హాజరై విద్యార్థిని విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ లక్ష్యాల మేరకు చదువుకొని ఉన్నత స్థితికి చేరుకొని, జీవితంలో స్థిరపడే వరకు జగనన్న ప్రభుత్వం తోడుగా ఉంటుందన్నారు. జగనన్న ఇచ్చిన కానుకతో మీరందరూ బాగా చదివి ఐఐటి సీటు సంపాదించాలని వారికి తెలియజేసినారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలత దేవి, విద్యకమిటి చైర్మన్ అజితవీరయ్య, పానకాలరెడ్డి, సుదర్శన్ బాబు, హారిక, రాజుకుమరి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.